ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.04.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఈరోజు ముగిసింది. రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది.
2. భారతీయ జనతా పార్టీ ఎస్.సి, ఎస్.టి., ఓబిసి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని టి.పి.సి.సి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్ లో బిజెపి ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ విడుదల చేసింది.
3. సీనియర్ బిజెపి నాయకుడు నరేంద్రమోది, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని వచ్చిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకుంది.
4. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి ఏ.టి.ఎమ్ గా మారిందని సీనియర్ బిజెపి నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు.

LAST DAY NOMINATIONS

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఈరోజు ముగిసింది. ఆంధ్రప్రదేశ్ తో సహా, తెలంగాణాలో వచ్చే నెల 13న పోలింగ్ జరుగుతుంది. అదే రోజున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కూడా ఎన్నికలు జరుగుతాయి. రాష్ట్రంలో నిన్నటి వరకు సుమారు 547 మంది అభ్యర్థులు, 856 నామినేషన్లు దాఖలు చేశారు. మల్కాజ్ గిరి నియోజకవర్గంలో అత్యధికంగా 53 నామినేషన్లు దాఖలు కాగా, భువనగిరిలో 45, చేవెళ్ళలో 44 నామినేషన్లు దాఖలయ్యాయి. రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఇదిలా ఉండగా, ఖమ్మం – వరంగల్ – నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి వచ్చే నెల 27న ఉప ఎన్నిక జరుగుతుంది. వచ్చే నెల 2వ తేదీన నోటిఫికేషన్ వెలువడుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఎన్నిక కోసం వచ్చే నెల 9వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అవసరమైతే మే 27న పోలింగ్ నిర్వహిస్తారు. డాక్టర్ పి.రాజేశ్వరరెడ్డి గత ఏడాది శాసనసభకు ఎన్నిక కావడంతో తన ఎమ్.ఎల్.సి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక అవసరమైంది.

PN/MSL

CHARGESHEET

భారతీయ జనతా పార్టీ ఎస్.సి, ఎస్.టి., ఓబిసి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని టి.పి.సి.సి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎస్.సి, ఎస్.టి. రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత ఉందని, కానీ బిజెపి మాత్రం ఆ రిజర్వేషన్లు తుడిచిపెట్టి, తమ ఆర్.ఎస్.ఎస్ అజెండాను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో రేవంత్ రెడ్డి - బిజెపికి వ్యతిరేకంగా ఛార్జ్ షీట్ ను విడుదల చేశారు. ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ఇతర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి – గడిచిన కాలంలో బిజెపి ట్రిపుల్ తలాక్, ఆర్టికల్

370, పెద్ద నోట్ల రద్దు, యూనిఫామ్ సివిల్ కోడ్, పౌర సవరణ చట్టంతో సహా ఆర్.ఎస్.ఎస్ అజెండాను అమలు చేసిందని గుర్తు చేశారు.

MIDDAY

ECI – COMPLAINT

సీనియర్ బిజెపి నాయకుడు నరేంద్రమోదీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని వచ్చిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు బిజెపి అధ్యక్షులు జె.పి.నడ్డాకు, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు లేఖలు పంపింది, ఈ నెల 29వ తేదీ ఉదయం 11 గంటల కల్లా తన స్పందన తెలియజేయాలని కోరింది. ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపైనర్లందరూ రాజకీయ ఉన్నత ప్రమాణాలు పాటించాలని ఎన్నికల సంఘం ఆ లేఖలో కోరింది. బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోది రాజస్తాన్ లోని బన్స్వారాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా చేసిన ప్రసంగంపై – కాంగ్రెస్, సి.పి.ఐ, సి.పి.ఐ.ఎమ్ లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులు చేశాయి. అలాగే కేరళలోని కొట్టాయంలో కాంగ్రెస్ నాయుడు రాహుల్ గాంధి చేసిన ఎన్నికల ప్రసంగంపై బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది.

NSD

ECI

ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాపార సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమల్లో పని చేసే ప్రతి వ్యక్తికి లోక్ సభ, శాసనసభ ఎన్నికల సందర్భంగా ఓటు వేసేందుకు సమయం కేటాయించడానికి ప్రజా ప్రాతినిధ్య చట్టం 135బి సెక్షన్ కింద వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆయా సంస్థలకు, పరిశ్రమలకు సూచించింది.

దినసరి వేతన కూలీలకు, వర్కర్లకు కూడా ఇది వర్తిస్తుందని, యజమాని కనుక ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే, శిక్షార్హులవుతారని పేర్కొంది.

PN

2024 లోక్ సభ ఎన్నికలు-తెలంగాణా-మెదక్:

లోక్ సభ ఎన్నికల ధారావాహికలో ఈ రోజు మెదక్ నియోజకవర్గం గురించి తెలుసుకుందాం. మెదక్,సిద్దిపేట్, నర్సాపూర్,సంగారెడ్డి,పటాన్చెరు,దుబ్బాక, గజ్వేల్ శాసనసభ సెగ్మెంట్లలో 18 లక్షల మందికి పైగా ఓటర్లు ఈ సారి తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మా విలేకరి గంగారామ్ గౌడ్ ఈ నివేదిక అందిస్తున్నారు:

Voicecast:

నియోజకవర్గాల పునర్విభజనలో బాగంగా మెదక్ పార్లమెంట్ స్థానం ఏర్పడింది మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కి ఎక్కువ శాసనసభ స్థానాలు సిద్దిపేట్నుంచి చేరాయి. గతంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ని గెలిపించిన చరిత్ర మెదక్ పార్లమెంట్ స్థానం కలిగి ఉన్నది. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని దేశములో నే ఒక ప్రత్యేక గుర్తింపుగా ఇక్కడ పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలిచిన అభ్యర్థి ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉంటాయని అలాంటి చరిత్ర కలిగిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం అంతేకాకుండా మెదక్ ను మెతుకు సీమాగా ప్రజలు పిలుచుకుంటారు మెదక్ లోక్ సభ స్థానానికి ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక జరిగిన మొదటి ఎన్నికలో BRS అధినేత మెదక్ నుంచే పార్లమెంటుకు ఎన్నికయ్యారు. కానీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టటంతో, పార్లమెంటు స్థానానికి రాజీనామా చేయగా, మళ్ళీ TRS అభ్యర్థికోతా ప్రభాకర రెడ్డి విజయం సాధించారు. గత 2019 ఎన్నికల్లో కూడా ఆయనసే విజయం సాధించారు. ఈ సారి ఆ పార్టీ వెంకటరామిరెడ్డి కి టికెట్టు ఖరారు చేసింది. ప్రస్తుతం BJP, BRS, కాంగ్రెసు మూడు ప్రధాన పార్టీలూ ఈ స్థానంపై

పట్టుకోసం పోటీపడుతూండటంతో త్రిముఖపోటీ నెలకొంది. ఇప్పటికే BJP అభ్యర్థి రఘునందన్ రావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ లో రాందాస్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రచారం చేశారు. అలాగే BJP అబ్యర్థి రఘునందన్ రావు తరఫున ఈ రోజు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా సిద్దిపేట్లో బహిరంగసభ నిర్వహించారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుని మీ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని ప్రజలను కోరనున్నారు ప్రజల ఓటు ద్వారా దేశ నాయకుడిని ఎంచుకోవాలని అమిత్ ష పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు స్థానం కోసం ఇంతవరకు 18 మంది నామినేషన్లు దాఖలు చేసి క్షేత్ర స్థాయిలో ప్రచారం చేస్తున్నారు.

PTC మెదక్.

I&B – AVIA

ఆసియా వీడియో అసోసియేషన్ ముంబైలో నిర్వహించిన భారతదేశంలో వీడియో భవిష్యత్ సదస్సును సమాచార, ప్రసార శాఖల కార్యదర్శి సంజయ్ జాజు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఛైర్మన్ అనీల్ కుమార్ లహోటి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంజయ్ జాజు భారతీయ మీడియా, వినోద పరిశ్రమ వంద బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. సమాచార సేవల నియంత్రణ బిల్లు 2023 గురించి ప్రస్తావిస్తూ జాజు.... నియంత్రణ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు బిల్లును తెచ్చినట్టు చెప్పారు.

NSD

కేంద్ర మంత్రి అమిత్ షా

రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి ఏటిఎంగా మారిందని సీనియర్ బిజెపి నేత, కేంద్ర హోంమంత్రి అమిత్షా ఆరోపించారు. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలు కలిసి పోయాయని, అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈరోజు సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బి.ఆర్.స్, కాంగ్రెస్ పార్టీలు, మజ్లీస్ పార్టీకి భయపడి విమోచన దినోత్సవాన్ని జరపటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు. నరేంద్రమోది మూడోసారి ప్రధానమంత్రి అయితే, తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతి నుంచి పూర్తిగా విముక్తి కల్పిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో బిజెపి పార్టీకి 400 సీట్లు రావాలంటే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో కమలం వికసించాలన్నారు.

పిటిసి

గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకి 400 స్థానాలు వస్తాయని, మూడోసారి మోది ప్రధానమంత్రి అవుతారని ఆ పార్టీ సీనియర్ నేత, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ధీమా వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ నామినేషన్ అనంతరం కొల్లాపూర్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు ఎంపీ రాములు, బిజెపి ఎంపీ అభ్యర్ధి భరత్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.

పిటిసి

SCORED

నిన్న ప్రకటించిన ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల విద్యా సంస్థల సంఘం విద్యార్థిని ఎమ్.అంకిత 470కి మార్కులకు గాను, 469 మార్కులు సాధించింది. అలాగే BPC, MEC, CEC, HEC కోర్సుల్లో జె.సోని 467 మార్కులు, ఇ.అంకిత 466 మార్కులు, ఇతర విద్యార్థులు కూడా అత్యధిక మార్కులు సాధించారు. ఇక రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో MPC కోర్సులు వెయ్యి మార్కులకు గాను దీక్షిత – 991 మార్కులు, ఆర్.కీర్తన 983, సి.హెచ్.నందిని 980 మార్కులు సాధించారు.

PN



**ECI-COMPLAINT:** Election Commission of India has taken cognizance of alleged model code of conduct violations by Senior BJP leader Narendra Modi and Congress leader Rahul Gandhi. ECI has sent letters to BJP President JP Nadda and Congress President Mallikarjun Kharge to seek response by 11 AM on 29th of this month. In the letters, ECI has directed that all star campaigners to set high standards of political discourse and observe provisions of MCC in letter and spirit. In their complaints, Congress, CPI and CPI(M) had raised objections on the speech made by Senior BJP leader Narendra Modi during his election speech in Baswara, Rajasthan. The BJP had raised objection on the election speech made by Congress leader Rahul Gandhi at Kottayam in Kerala. NSD 10

**SCORED:** A student of Mahatma Jyotiba Phule Backward Classes Educational Institutions Society (MJPBCEIS) M. Ankita has scored 469 out of 470 marks in the first-year Intermediate Public Examination, results of which were announced